# టి. శ్రీలక్ష్మీనాగజ్యోతి

## మొదటి కథ

"స్వామీ! మిమ్ములను మా అయ్యగారు అర్జంటుగా పిలుచుకొని రమ్మన్నారు. మరలా వారు గూడూరు వెళ్లాలట" అని అంటున్న గోపీ రెడ్డిగారి డ్రైవరు మాటలకు "ఇప్పుడే వస్తున్నా నంటూ ఇంట్లోకిపోయి కండువా కప్పుకొని రెడ్డిగారింటికి బయలుదేరాడు దీక్షితులు.

దీక్షితులు గారి అబ్బాయికి మూడు రోజుల నుంచి ఒకటే జ్వరం. మంచం మీద నుంచి లేవడంలేదు. మామూలు వైద్యాలకు తగ్గడం లేదు. రెండురోజులు చూసి నెల్లూరు పెద్ద డాక్టర్లకు చూపించాలనుకున్నాడు. టెస్టులు వగైరాలకు కనీసం ఐదొందల రూపాయలైనా కావాలి. పండుగరోజులు. తెల్సిన ఇద్దరిని అడి



గితే ఖాళీచేయి చూపించారు. వీలైతే రెడ్డిగారిని అడగాలి అనుకుంటూ రెడ్డిగారి ఇల్లు చేరాడు దీక్షితులు.

డ్రైవరు కారు తుడవడం పూర్త

యింది. "స్వామీ! మీ కోసమే ఎదురుచూస్తు న్నాను. రేపు నెల్లూరులోని మా యింట్లో లక్ష్మీ పూజ చేసి వెళ్లండి" అంటూ కారెక్కి దీక్షితులు గారికి ఎలాంటి మాట్లాడే అవకాశం లేకుండా వెళ్లిపోయాడు గోపీరెడ్డి.

గోపీరెడ్డి తండ్రిగారికి కేవలం రెండెకరాల పొలం ఉండేదట. గోపీరెడ్డి పెరిగి పెద్దైన పిమ్మట ఆ కుటుంబానికి అదృష్టం కల్సివచ్చింది. కాంట్రాక్టు పనులపై కొన్ని వందల కోట్లు సంపాదించాడంటారు. మొన్న ఎలక్షన్స్‌లో సమితి ప్రెసిడెంట్‌గా పోటీ చేసిన అభ్యర్ధికి పెద్ద మొత్తం అందజేసాడని అనుకుంటారు.

ఎవరైనా గ్రామంలో ఎదురైతే మాటల సందర్భంలో "నీకేమి స్వామీ! పెద్దరెడ్డి మీరడిగితే కాదనడు కదా!" అంటారు. కాని యదార్ధంగా వారిని ఇప్పటివరకూ ఏదీ అడగలేదు. వాళ్ల నాన్నగారి హయాం నుండి వారి యింటి పౌరోహిత్యం. ప్రతి శుక్రవారం వారి యింటికి పోయి లక్ష్మీపూజ చేయడం, వారు హారతిలో వేసే పది రూపాయలను తీసికొని రావడమే!

ఇప్పుడు దీక్షితులు గారికి ఐదొందలు అత్యవసరమయినాయి. చుట్టుప్రక్కల డెంగీ జ్వరం సోకింది. ఏ జ్వరమో తెల్సుకోవాలంటే నెల్లూరుకు పోవాలి. చిన్నగ్రామం కాబట్టి దీక్షితులవారి అబ్బాయికి జ్వరం అని అందరికీ తెలిసిపోయింది. గోపీరెడ్డి గారికి కూడా ఈ విషయం వాళ్ల తోటమాలి చెప్పిఉంటాడు.

తర్వాతరోజు రెడ్డిగారింటికి వెళ్లాడు. పూజాది కార్యక్రమాలు పూర్తిచేసాడు. హారతి పళ్లెంలో వారిచ్చిన పదిరూపాయలు తీసుకొన్నాడు దీక్షితులు. అవసరాన్ని రెడ్డిగారికి చెప్పాలంటే హాలులో వారి ప్రక్కన చాలామంది పెద్దలు కూర్చుని ఉన్నారు.



అప్పటికీ అభిమానాన్ని చంపుకొని రెడ్డిగారి భార్యకు తన అవసరాన్ని తెలియజేసాడు. పాపం! ఆమె చేతిలో ఏమీలేదు. ఎలాగో రెడ్డి గారికి ఆమె తెలియజేసినా పట్టించుకోలేదు. ఛార్జీలకు రెడ్డిగారి భార్య ఇచ్చిన ఇరువది రూపాయలు తీసుకున్నాడు.

గోపీరెడ్డిగారి స్నేహితుడు కాబోలు... పేద బ్రాహ్మడిలా ఉన్నాడు. పదిరూపాయలే ఇచ్చినట్లున్నారు అంటే... "వీళ్లకు డబ్బులు ఎక్కువ ఇస్తే మళ్లీ అంతే కావాలంటారు. లేనిపోని అలవాటు చేయడం ఎందుకు? దీక్షితులకు ఇచ్చినది చాలు" అన్న గోపీరెడ్డిగారి మాటలు వింటూ చాలా బాధపడ్డాడు దీక్షితులు. గొప్పోళ్లకు తన లాంటి పేదోళ్లను చూస్తే ఎంత చిన్నచూపు అనుకుంటూ తిన్నగా బయలుదేరి బస్సుకోసం రోడ్డు పై నిలబడ్డాడు దీక్షితులు.

మనసంతా ఇంట్లో జ్వరంతో ఉన్న అబ్బాయి మీదనే ఉంది. బస్సు ఇంకా రాలేదు.

నా ప్రక్కనే కారాగింది. ఎవరో నన్ను పిలిచారు. నన్నా అవునా కాదా అనుకుంటూ దగ్గరకు వెళ్లాను. ఇందాక గోపీరెడ్డిగారి యింట్లో వారితో మాట్లాడుతుండిన వ్యక్తి.

-స్వామీ! ఈ రోజు మా యింటికి పురోహితుడు ఆరోగ్యం సరిలేక రాలేదట. ఇప్పుడే మా ఆవిడ ఫోన్‌చేసింది. మీకభ్యంతరం లేకపోతే మా యింటికి వచ్చి పూజచేసి వెళతారా?" అంటూ వారు అడిగేసరికి కాదనలేకపోయాడు దీక్షితులు. కారెక్కాడు.




ఇంటిముందు కారాగింది. దీక్షితులు పూజ గదిలోకి ప్రవేశించాడు. దంపతులిద్దరూ భక్తి శ్రద్ధలతో దేవుని ముందు కూర్చున్నారు. పూజ చేసేముందు పేర్లు, గోత్రం చెప్పమన్నాడు. గీతమ్మ, సుధాకర్‌రెడ్డి అని చెప్పారు. పూజాది కార్యక్రమాలు ముగించి హారతిపళ్లెం వారిముందు ఉంచాడు దీక్షితులు. వారు హారతిపళ్లెంలో ఉంచిన ఐదువందల రూపాయల నోటు చూసి ఆశ్చర్యంగా చూసాడు వారివైపు.

బిడ్డ ఆరోగ్యం నిమిత్తం దీక్షితులకు ఆ మొత్తం అందించడానికి పార్వతీ పరమేశ్వరులే ఆ దంపతుల రూపంగా వచ్చారనిపించింది.

“స్వామీ! అలా చూస్తున్నారేమిటి? మేము గోపీరెడ్డి గారంత గొప్పవారం కాకపోయినా, మా తృప్తికొద్దీ మీకిచ్చాము. మేము మధ్యతరగతి కుటుంబీకులం. ఏదో మా పిల్లలు ఎవరిపాటికి వారు సుఖంగా జీవిస్తున్నారు. మీరు నాకు కనిపించడం, నా శ్రీమతి కోరిన విధంగా పూజ నిర్వహించడం మాకెంతో సంతోషంగా ఉంది. కాదనకండి” అంటున్న ఆ దంపతులను మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు దీక్షితులు. కారులో దీక్షితులవారిని బస్టాండులో వదిలి వెళ్లిపోయాడు డ్రైవరు.

తర్వాత రోజు నెల్లూరులో అన్నిరకాల పరీక్షలు చేసిన తరువాత, దీక్షితులగారి అబ్బాయకి ప్రమాదకరమైన జ్వరం కాదని తెల్సింది. రెండురోజులలో పూర్తిగా కోలుకున్నాడు. ఒక్కగానొక్క కొడుకు. వాడికేదైనా జరిగితే తట్టుకోగలమా! ఆలోచిస్తున్నాడు దీక్షితులు.

కుటుంబ పోషణ కోసం పూజారిగా పని చేస్తున్న దీక్షితులు జీవితంలో ఎవ్వరినైనా మరచిపోవచ్చు గాని తనకు అడగకనే సాయంచేసిన ఆ దంపతులను మరచిపోగలడా?

ఎంతో డబ్బున్న కోటీశ్వరుడైనప్పటికీ ఇతరులకు సహాయం చేయడానికి మనస్సొప్పని వారికి, మధ్యతరగతి కుటుంబీకుడయిన తాటిపర్తి సుధాకర్‌రెడ్డి, వారి ధర్మపత్ని గీతమ్మగార్లకు ఎంత తేడా!

*(గోపీరెడ్డిగారి యింటిలో దీక్షితులవారి ఆందోళన, వారు అతనికి సహాయం చేయకపోవడం సుధాకర్‌రెడ్డి గమనించి, తనకు సహాయం చేసాడని దీక్షితులవారికి తెలియదు.)*